# మార్బుల్ స్టోన్స్ పడటంతో ఇద్దరు మృతి



**టి మీడియా, జనవరి 24, మహబూబాబాద్:** జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. ట్రాలీ నుంచి మార్బుల్ స్టోన్స్ దించుతుండగా మీద పడటంతో ఇద్దరు మరణించారు.వివరాల్లోకి వెళ్తే.. గార్ల మండలం బంగ్లా తండాలో ఇందిరమ్మ ఇల్ల నిర్మాణం కోసం మార్బుల్ స్టోన్స్?ను బంగ్లా తండాకు తీసుకొచ్చిన ఈ ప్రమాదం జరిగింది. మృతులను బంగ్లా తండాకు చెందిన బోడ తరుణ్ (25), ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం నెమలిపురికి చెందిన ట్రాలీ డ్రైవర్ గుగులోతు అవినాశ్(25)గా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.


ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 19
సంచిక : 127
పేజీలు : 3

ఆదివారం, జనవరి 25, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

## కస్తూరిబా గాంధీ పాఠశాల చుట్టూ మురుగునీరు



### విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదం

**టీ మీడియా,జనవరి 24, సింగరేణి (కారేపల్లి):** సింగరేణి మండల పరిధిలో ఇటీవల చేపట్టిన రహదారి పనులు ప్రజల ఆగ్రహానికి కారణమవుతున్నాయి. రోడ్డు వేసిన కొద్ది రోజులకే గుంతలు ఏర్పడి, వెంటనే ప్యాచ్? వర్కులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పనులు పూర్తికాకముందే డాంబర్? రోడ్డు మొత్తం ప్యాచ్‌లతో నిండిపోవడం, కొన్నిచోట్ల కంకర తేలుతూ దర్శనమివ్వడం పనుల నాణ్యతపై తీవ్ర సందేహాలు కలిగిస్తోంది.పేరుపల్లి గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్డు మూడు విద్యుత్? స్తంభాలను కలుపుకొని వేయడం సర్వత్రా విమర్శలకు దారి తీసింది. కనీస ప్రణాళిక లేకుండా, భద్రతా ప్రమాణాలు పట్టించుకోకుండా రోడ్డు నిర్మాణం చేపట్టినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇదిలా ఉండగా, కారేపల్లి సొసైటీ సమీపంలో నిర్మిస్తున్న కల్వర్టు.. గ్రామంలోని మురుగు నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటోంది. ఫలితంగా పక్కనే ఉన్న కస్తూర్బా పాఠశాల పరిసర ప్రాంతమంతా మురుగునీరు చేరి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. పందులు, దోమలు ఈ మురుగునీరు నివాసంగా మారింది.దీంతో అక్కడ చదువుతున్న విద్యార్థులకు అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇంతటి సమస్యలతో కూడిన రహదారి పనులపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లేకపోతే కాంట్రాక్టర్? నిర్లక్ష్య పనితీరుకే ఇదంతా నిదర్శనమా అన్న ప్రశ్నలు ప్రజల్లో ఉదయిస్తున్నాయి. ఆశ్చర్యకరంగా, పనులు పూర్తికాకముందే కొన్ని బిల్లులు చెల్లింపులు చేసినట్టు వినికిడి కూడా కలకలం రేపుతోంది.మొత్తంగా కారేపల్లి మండలంలో రహదారి పనులు అస్తవ్యస్తం గా, నాణ్యత లోపాలతో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పనుల నాణ్యతపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



# మట్టి దందాలకు కొత్త మార్గాలు

### గోదాం నిర్మాణం పేరుతో గుట్టల తవ్వకం

### పర్మిషన్లు ఉన్నాయి అంటూ తరలింపు



**టీ మీడియా,జనవరి24, సింగరేణి (కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని గుట్ట కింద గుంపు గ్రామంలో గోదాం నిర్మాణాన్ని అడ్డుపెట్టుకుని మట్టి దందా జోరుగా సాగుతోంది. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల మేలు లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంఘం ఆధ్వర్యంలో 15 వేల మెట్రిక్? టన్నుల ధాన్య నిల్వ సామర్థ్యంతో సుమారు రూ.9.85 కోట్ల వ్యయంతో గోదాం నిర్మాణ పనులు చేపట్టింది. ఈ గోదాం కోసం ప్రభుత్వ భూమిగా గుర్తించిన గంగాదేవి గుట్టను చదును చేసే క్రమంలో భారీ యంత్రాలతో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. అయితే తీసిన మట్టిని గోదాం పనులకు, రహదారి నిర్మాణానికి వినియోగించాల్సి ఉండగా, దానికి విరుద్ధంగా కొందరు భూభకాసురులు ప్రజాప్రతినిధుల అండదండలతో ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.మండలంలో ట్రాక్టర్ మట్టి ధర రూ.1000 నుంచి రూ.1500 వరకు విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ అక్రమ రవాణాతో మండలంలోని పలు రహదారులు, ప్రైవేట్ స్థలాలకు మట్టి తరలిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. మండల కేంద్రంలో ట్రాక్టర్లు, టిప్పర్లు యథేచ్ఛగా తిరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.గోదాం నిర్మాణం పేరుతో సాగుతున్న ఈ మట్టి దందాపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టి, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# టీ మీడియా కథనానికి స్పందించిన సారపాక సర్పంచ్

**టీ మీడియా ,జనవరి 24, బూర్గంపాడు :** సారపాక ఐటిసి పి ఎస్ పి డి ఇండస్ట్రియల్? ఏరియాలో కాంటాక్ట్ కార్మికుల కోసం ప్రభుత్వం తరపున ఏర్పాటుచేసిన ఈఎస్ఐ డిస్పెన్సరీ లో సరియైన అడ్మినిస్ట్రేటర్ లేక నిర్వాహణ లోపం కొట్టొచ్చినట్లు కనపడుతుందని ఆందోళన వ్యక్తం చేసిన సారపాక సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్. పాలకవర్గ సభ్యులు వివిధ రాజకీయ పార్టీల నేతలతో కలిసి ఈఎస్ఐ డిస్పెన్సరీ ను సందర్శించి పరిశీలించినారు. ఈ సందర్భంగా కిషోర్ శివరాం నాయక్ అక్కడున్న సిబ్బందితో వివరాలు అడిగి వైద్య సేవలు ఎలా అందిస్తున్నారు అనేటువంటి విషయాలను తెలుసుకున్న అనంతరం వారు మాట్లాడుతూ సేవలు అందించాల్సిన ప్రధాన వైద్యులే అందుబాటులో లేకపోతే కాంట్రాక్ట్ కార్మికులు అనారోగ్యాల తో డిస్పెన్సరీ కి వచ్చి ఎవరికి చెప్పుకోవాలో తెలియని దుస్థితి ప్రస్తుతం ఇక్కడ కనిపించిందని ఆరోపించారు. కోట్ల రూపాయలు వేలాది మంది కాంట్రాక్ట్ కార్మికుల జీతాల నుండి కట్ చేస్తూ కూడా సరిపడా మందులు అందించక పోవడం, మందులు, డాక్టర్ అందు బాటులో లేకపోవడం సిగ్గుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రోగం ఒకటైతే మందు ఇంకోకటి ఇచ్చేటట్లుగా కనిపిస్తుందని అన్నారు. ఇంత పెద్ద ఏరియాలో వేలాదిమంది కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలు జీవిస్తున్న ఏరియా లో అందించాల్సిన మందులు ఎందుకు రావటం లేదని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో కాంట్రాక్టు కార్మికుల ఆరోగ్యాలను కాపాడటం కోసం తాను స్వయంగా రాష్ట్ర మంత్రులను, ఉన్నతాధికారులను కలిసి విన్నవిస్తానని తెలిపారు. స్థానిక వైద్యుడి తో


మిగతా 3లో


# ఈజీఎస్ సామాజిక తనిఖీ సభ

### -అధికారులపై సర్పంచ్ ఆగ్రహం



**టీ మీడియా ,జనవరి 24 ,భూర్గంపాడు :** గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో కూలీలకు చెల్లించాల్సి ఉన్న బకాయిలను బ్యాంకు ఖాతాలో వేయకపోవడం, గ్రామసభలో ఉండవలసిన అధికారులు ఉండకపోవటంతో అగ్రహం వ్యక్తం చేసిన సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్.సంవత్సరానికి గాను పనులు చేపట్టిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ పై సారపాక గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించినారు ఈ సభలో సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ అధ్యక్షత వహించి ప్రసంగించారు . మొదటగా మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చాలన్న ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపడుతూ ఇదే పేరును కొనసాగించాలని గ్రామసభలో ఆమోదింప జేసిన సర్పంచ్ జి కిషోర్ శివరాం నాయక్ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ప్రాంతంలో పనిచేసిన వారి కి అందించాల్సిన సౌకర్యాలు గాని చెల్లించాల్సిన కూలి డబ్బులు గానీ నేరుగా వారి ఖాతాలోకి సమయానుకూలంగా చేరే విధంగా అధికారులు కృషి చేయాలని అన్నారు గ్రామసభ నిర్వహిస్తున్నాము అంటే ఏర్పాట్లు చేయాల్సిన అధికారులు హాజరవ్వాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించడం సరైన పద్ధతి కాదని అగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి పునరావృతం కాకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని జవాబుదారీ తనంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకం అని అన్నారు. దేశంలో నిరుపేదలు కూలి లేక ఆకలితో బాధపడే వారు ఉండకూడదనే సహృదయం తో ఈ పథకాన్ని తీసుకొచ్చి ప్రజల ముంగిట ఉంచారని అన్నారు. పని ప్రదేశంలో ప్రభుత్వం తరపున అందించే మౌలిక వసతులు సౌకర్యాలు తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు. లేనియెడల తాను స్వయంగా పనుల జరుగుతున్న ప్రదేశంలో పరిశీలించి తగు చర్యలు చేపడతానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కూలీల లెక్కల్లో ఏమైనా లోటు పాట్లు జరిగి ఉంటే వాటిని సరిచేసి చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కన్నెదారి రమేష్, గ్రామపంచాయతీ ఈవో మహేష్ కుమార్, పాలకవర్గ సభ్యులు కొమరం సావిత్రి, మువ్వ వెంకటేశ్వరరావు, మూలం నవ్యశ్రీ, పాటి అశోక్, ఏసోబు, బీమా, మిగతా సభ్యులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఈజీఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాన్సెంట్రిక్స్ తో యస్.బి.ఐ.టి. అవగాహనా




**టి మీడియా, జనవరి 24, ఖమ్మం :** అమెరికాలోని కాలిఫోర్నియా కేంద్రంగా నిర్వహించబడుతున్న ప్రముఖ అంతర్జాతీయ ఐ.టి., ఐ.టి, అనుబంధ సేవల సంస్థ కాన్సెంట్రిక్స్ క్యాటలిస్ట్ తో తమ కళాశాల అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు శనివారం కళాశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి, విద్యార్థుల సమక్షంలో ఈ అంగీకారానికి వచ్చినట్లు తెలిపారు. హైదరాబాద్ కు దీటుగా ఖమ్మంకు అంతర్జాతీయ సంస్థలను పిలిపించి తమ విద్యార్థులకు ప్రపంచ ఆధునిక, సాంకేతిక పోకడలపై అవగాహనా కలిగించటం అటానమస్ గా తమ భాధ్యత అని గుర్తుచేసారు.క్యాంపస్ టు కార్పోరేట్" అనే అంశంతో నిర్వహించిన సదస్సులో సంస్థ సీనియర్ హెచ్.ఆర్. మేనేజర్ డి. సందీప్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ ఏఐ వల్ల ఉద్యోగాల కొరత ఏర్పడదని, ఉద్యోగ స్వభావం మాత్రమే మారుతుందని తెలిపారు. కృత్రిమ మేధ మానవ మేధస్సులో ఒక చిన్న సృష్టి మాత్రమేనని, ఏ కృత్రిమ మేధస్సు కూడా మానవ మేధస్సును మించినవి కావని తెలిపారు. మారుతున్న కాలాన్ని బట్టి మనుషులు, ముఖ్యంగా విద్యార్థుల ఆలోచనలు మారాలని అప్పుడే అందివచ్చే అవకాశాలను సద్వినియోగపరచుకుంటారని తెలిపారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి మాట్లాడుతూ ఫార్చ్యూన్ 500 కంపెనీలైన అమెజాన్, నెట్?ఫ్లిక్స్, ఊబర్, ఫ్లిప్ కార్ట్ వంటి సంస్థలే కాకుండా సుమారు 2000 కంపెనీలు క్లయింట్స్ గా కలిగిన కాన్సెంట్రిక్స్ తమ కళాశాలతో ఒప్పందం కుదుర్చుకోవడం హర్షించదగ్గ విషయమని అభిప్రాయపడ్డారు. ఈ అవగాహనా ఒప్పందం ద్వారా విద్యార్థులకు ఇంటర్న్ షిప్స్, వర్క్ షాప్స్ మరియు ఉద్యోగ అవకాశాలకు అంగీకారం కుదిరిందని కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. విద్యార్థులు తమ నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాన్సెంట్రిక్స్ క్యాటలిస్ట్ సీనియర్ హెచ్.ఆర్. డి. సంతోష్, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాఎం ఎ.వి.వి. శివ ప్రసాద్. ఇన్నోవేషన్ భాద్యులు డా? యమ్. మురళీ మోహన్, వివిధ విభాగాల హెచ్ ఒడిలు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డా జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు వేడుకలు

**టీ మీడియా,జనవరి24, అన్నపురెడ్డిపల్లి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం లోని మహాత్మ జ్యోతి బా పూలే వెనుకబడిన తరగతుల బాలుర డిగ్రీ , జూనియర్ కళాశాలలో శనివారం ఇంటర్మీడియట్ విద్యార్థుల ఫేర్వెల్, కాలేజీ వార్షికోత్సవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాంతీయ సమన్వయాధికారి సీహెచ్ రాంబాబు, డీసీఓ బ్యూలా రాణి, అన్నపరెడ్డిపల్లి ఉప సర్పంచ్ అశోక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్సీఓ రాంబాబు మాట్లాడుతూ... విద్యార్థుల ఉన్నత చదువుతో పాటు పోటీ పరీక్ష రంగంలో ముందు ఉండాలన్నారు.క్రీడారంగ ప్రాధాన్యత గురించి తెలిపి స్టేట్ లెవెల్ ఆల్ ఇండియా లెవెల్ లో పాల్గొన్న విద్యార్థులను వారికి శిక్షణ ఇచ్చిన పీడీ డాక్టర్ రఘువరన్ ను అభినందించారు. కళాశాల స్పెషల్ ఆఫీసర్ ఎస్ కె బురాన్ మాట్లాడుతూ కళాశాల వార్షిక నివేదిక లో భాగంగా విద్యార్థుల అభివృద్ధి కి కారణమైన అధ్యాపకుల గురించి ,విద్యార్థుల ఉత్తీర్ణత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. వార్షిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలోని అధ్యాపకులకు, అధ్యాపకేతర బృందానికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ టీ పి శ్రీకాంత్, డిప్యూటీ వార్డెన్ మధు, పి డి. డాక్టర్ రఘు వరుణ్ అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు, తల్లి తండ్రులు, పాల్గొన్నారు.



## సీసీ రోడ్లకు ఎమ్మెల్యే పాయం శంకుస్థాపన

**టీ మీడియా,జనవరి24,పినపాక:** పినపాక మండలం ఎల్చిరెడ్డిపల్లి గ్రామంపంచాయతీలో సుమారు రూ.4 లక్షల 50 వేల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, బోటిగూడెం గ్రామం, బయ్యారం గ్రామపంచాయతీలో రూ.6 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన, పాతిరెడ్డి పాలెం గ్రామపంచాయతీ పరిధిలో సుమారు రూ.6 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని అభివృద్ధి పనులను ప్రారంభించారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా ప్రజలకు మరింత సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్వో గోంధి గోపాలకృష్ణ, ఎంపీఓ కాంతిపూడు వెంకటేశ్వరరావు, పీఆర్ డీఈ వైశ్య నాయక్, పీఆర్ ఏఈ వంశీ, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్. ఆదినారాయణ, హౌసింగ్ ఏఈ బురుగు వెంకటేష్, ఐటిడిఎ ఏఈ ఎన్. నరేష్, బయ్యారం సర్పంచ్ బాగబోయిన చందర్ రావు, ఉప్పక సర్పంచ్ మట్టా బాబు రావు, ఉప్పక ఉపసర్పంచ్ కోడెం రామ్మోహన్ రావు, కంది సుబ్బారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గంగిరెడ్డి సంజీవరెడ్డి, ఉడుముల లక్ష్మారెడ్డి, బండారు సాంబ, బుల్ రెడ్డి, పొనగంటి మల్లయ్య, పేరం వెంకటేశ్వరరావు తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులను ప్రకటించిన సింగరేణి

**టి మీడియా, జనవరి 24, కొత్తగూడెం:** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భముగా కొత్తగూడెం ఏరియాలో ఎంపిక అయిన ఏరియా ఉత్తమ అధికారి ఉ ఉద్యోగి (సెంట్రల్ ప్రోగ్రాం), గనుల వారిగా ఉత్తమ ఉద్యోగులను శనివారం సింగరేణి యాజమాన్యం ప్రకటించింది. 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియాకుగాను (సెంట్రల్ ప్రోగ్రాం)కు ఏరియా ఉత్తమ అధికారిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ఎం.షాలేం రాజు, ఉత్తమ ఉద్యోగిగా బి. సురేష్ బాబు, ఎలక్ట్రీషియన్ (ఓసిపి), వికే ఓసి ఎంపిక అయ్యారు.





## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**టీ మీడియా,జనవరి24,ఇల్లెందు:** ఇల్లందు పట్టణంలోని 11,14,16,17,19 వార్డులలో రూ. 1కోటి 73 లక్షలతో నూతన సిసి రోడ్డు, డ్రైనేజ్ పనులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని ఎమ్మెల్యే కనకయ్య అన్నారు. కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, కాంగ్రెస్ పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డా డానియల్, పులి సైదులు, మాజీ మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాంమహేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్లు జానిపాషా, పులిగండ్ల మాధవరావు, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, జాని, సుదర్శన్ కోరి, ఉల్లంగి సతీష్, రాజు సర్పంచ్ లు పాయం స్వాతి, పాయం లలిత, అరెం ప్రియాంక, వల్లాల మంగమ్మ, మాజీ కౌన్సలర్ పత్తి స్వప్న, గోచికొండ శ్రీదేవి, టౌన్ మహిళ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లోకి వలసల జోరు

### 4వ వార్డులో గులాబీకి షాక్

**టి మీడియా, జనవరి 24, ఖమ్మం రురల్ :** ఏదులాపురం మున్సిపాలిటీలో ఎన్నికల నగారా మోగకముందే రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. అధికార కాంగ్రెస్ పార్టీ తన వ్యూహాలకు పదును పెడుతుండటంతో, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి చెందిన కీలక నేతలు హస్తం గూటికి క్యూ కడుతున్నారు. శనివారం 4వ వార్డులో బీఆర్ఎస్?కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ వార్డులో పట్టున్న కీలక నేతలు అరెంపుల జ్యోతి, అరెంపుల బ్రహ్మం దంపతులు తమ అనుచరులతో కలిసి గులాబీ జెండాను విడనాడి హస్తం గూటికి చేరారు. తాజాగా అరెంపుల దంపతులతో పాటు మరో 15 కుటుంబాలు కాంగ్రెస్?లో చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్యాలయ ఇన్?చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి వీరందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణకు ఈ వలసలే నిదర్శనమన్నారు. ఏదులాపురం అభివృద్ధి మంత్రి పొంగులేటితోనే సాధ్యమన్నారు.



## సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**టీ మీడియా,జనవరి24,ములకలపల్లి:** ములకలపల్లి మండలంలో శనివారం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పర్యటించారు. ముందుగా కొత్తగంగారం గ్రామంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన సుంకిపాక శివకుమార్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి మంజూరయ్యే ఇందిరమ్మ ఇళ్ల పథకంలో తొలి ప్రాధాన్యత కల్పించి ఇంటిని మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కుంజా రమేష్ ను పరామర్శించి మెరుగైన వైద్యం కోసం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు.పాత గంగారం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు మిడియం ముత్యాలు కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. అనంతరం తాళ్లపాయి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. అదే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.మండల కేంద్రంలోని రైతు వేదికలో ముఖ్యమంత్రి సహాయ నిధి,కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో మంజూరైన వ్యవసాయ పరికరాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు,తాసిల్దార్ భగవాన్ రెడ్డి,ఎంపీడీవో రామారావు వ్యవసాయ అధికారి అరుణ్ బాబు, సర్పంచులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కొమ్ముగూడెం జీపీ భవన్‌కు శంకుస్థాపన

### స్థల దాతను సన్మానించిన సర్పంచ్ భద్రయ్య

**టీ మీడియా,జనవరి24,సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి మండలం కొమ్ముగూడెం గ్రామపంచాయతీ కార్యాలయ భవన్ కు శనివారం సర్పంచ్ కల్తి భద్రయ్య శంకుస్థాపన చేశారు. గ్రామానికి చెందిన కరపటి వెంకటమ్మ జీపీ భవన నిర్మాణానికి స్థలాన్ని దానం చేశారు. దానిలో కొమ్ముగూడెం పాలకవర్గం ఆధ్వర్యంలో భూమి భూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. స్థలదాత కరపటి వెంకటమ్మను పాలవర్గం అభినందించి సన్మానించింది. ఈసంధర్భంగా సర్పంచ్ కల్తి భద్రయ్య మాట్లాడుతూ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ పూనెం రమ, కార్యదర్శి లోకేశ్వరి, వార్డు సభ్యులు నగేశ్, శ్రీను, భవాని, విష్ణుమూర్తి, హరీష్, గ్రామస్తులు సట్టు వీరభద్రం, పెనక సత్యం, పూనెం వెంకటేశ్వర్లు, నర్సింహరావు, ఈసం రాజు, అశోక్, వర్స సీతారాములు, పెనక వెంకన్న, శ్రీను, జగన్, పాయం కోటి తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి సంత నిలుపుదల చేయాలని తీర్మానం

**టీ మీడియా,జనవరి24,సింగరేణి(కారేపల్లి) :** కారేపల్లి సంత ను నిలుపుదల చేయాలని గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానించినట్లు పంచాయతీ కార్యదర్శి నెహ్రు ఒక ప్రకటనలో తెలిపారు. సంతకు వచ్చు ఆదాయంలో గ్రామపంచాయతీకి 15శాతం చెల్లించాలని, దానిని 2014 నుండి చెల్లించటంలేదని ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించి గ్రామపంచాయతీ తీర్మానం నెం.20 ద్వారా ఆదివారం జరిగే సంత ను నిలుపుదల చేస్తున్నట్లు కార్యదర్శి తెలిపారు.





## గింగిరాలు తిప్పుతున్న గిరిగిరి

### -చిరు వ్యాపారులు, టార్గెట్

### -రూ. పదికి పైనే వడ్డీ

**టి మీడియా,జనవరి 24,మహబూబాబాద్ :** చిటీ, వారం వారం ఫైనాన్స్ వ్యాపారం. అధిక వడ్డీ వసూలు చేస్తూ అక్రమ సంపాదన మూడు పువ్వులు.. ఆరు కాయలుగా సాగుతుంది. ఎలాంటి అనుమతి లేకుండానే ప్రతి వారం కొందరు వచ్చి గ్రామాల్లోని చిరు వ్యాపారులను అడ్డాగా చేసుకొని వారి ఆవాసాలనే ఆసరాగా మలుచుకొని వడ్డీ వ్యాపారం చేస్తున్నారు. జిల్లాలోని, కొత్తగూడ మండలకేంద్రంతో పాటు ఆయా ప్రాంతాల నుంచి కొందరు ఇక్కడ ఏజెంట్లతో వడ్డీ వ్యాపారం సాగిస్తు న్నారు. ఏజెన్సీలో ఎలాంటి వ్యాపారం చేయాలన్న 1/70 చట్టానికి లోబడి ఉండాలన్న నిబంధనలు ఉన్నాయి. చట్టవిరుద్ధమని నిబంధనలు ఉన్నా అధికారులు కట్టడి చేయడం లేదని మండలంలో ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు.

**రూ.10కి పైనే వడ్డీ....**

ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని మండలంలోని చిరువ్యాపారులను ఆసరాగా చేసు కొని గిరిగిరి, ఫైనాన్స్ చిటీల రూపంలో అక్రమంగా సంపాదిస్తున్నారు. రూ.1,000 నుంచి మొదలు రూ.50వేల వరకు ఇస్తూ రూ.10 నుంచి రూ.20 మధ్యలో వడ్డీ వసూలు చేస్తున్నారు.



## అభివృద్ధిలో పాలేరు నంబర్ వన్

### తుంబూరు దయాకర్ రెడ్డి

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**టి మీడియా, జనవరి 24, ఖమ్మం :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మార్గనిర్దేశంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థానంలో దూసుకెళ్తుందని మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్?చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం నగరం శ్రీనగర్ కాలనీలోని మంత్రి నివాసంలో తిరుమలాయపాలెం మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. మొత్తం 109 మంది బాధితులకు రూ.38.70 లక్షల విలువైన చెక్కులను అందజేస్తూ పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

**సాగు, తాగునీటిలో అగ్రగామి..**

ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి ప్రత్యేక చొరవతో పాలేరు నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తోందని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎం.ఎల్.ఎస్. పాయింట్ వద్ద సిసి కెమెరాలు

### -మేనేజర్ లతో అదనపు కలెక్టర్ సమావేశం

**టి మీడియా, జనవరి 24, ఖమ్మం:**జిల్లాలో ఉన్న గన్ని బ్యాగుల స్టాక్ పటిష్టంగా భద్రపర్చాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం గన్ని సంచుల స్టాక్ పై గోడౌన్ మేనేజర్ లతో సమావేశం నిర్వహించారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి బంగ్లాదేశ్ నుంచి జూట్ సరఫరాకు ఆటంకాలు ఏర్పడ్డాయని, రాబోయే రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు గన్ని బ్యాగుల ఇబ్బందులు రాకుండా మన రేషన్ షాపులు, గోడౌన్ నుంచి అందుబాటు లో ఉన్న స్టాక్ భద్రపర్చుకోవాలని అన్నారు.ప్రతి రేషన్ షాపు, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఎంత స్టాక్ సరఫరా చేశామో రికార్డు పరిశీలించి గన్ని బ్యాగులు సరిగ్గా ప్యాకింగ్ చేసి రవాణా చేయాలని అన్నారు. రవాణ సమయంలో సంబంధిత వాహనాలను ఇతర అవసరాలకు వినియోగించడానికి వీలు లేదని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. గన్ని బ్యాగుల రవాణా సమయంలో ఒక రూట్ లో చివరి రేషన్ షాపు నుంచి ముందు సేకరించాలని, ప్రతి రేషన్ షాపు నుంచి ఎం.ఎల్.ఎస్. పాయింట్ కు గన్ని బ్యాగులు తరలించాలని, అక్కడ రాత్రిపూట గన్ని బ్యాగుల స్టాక్ చోరి కాకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎం.ఎల్.ఎస్. పాయింట్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. వానాకాలం లో ధాన్యం కొనుగోలు సక్రమంగా జరిగేందుకు రవాణా కాంట్రాక్టర్లు బాగా పని చేశారని అదనపు కలెక్టర్ ప్రశంసించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, గోడౌన్ మేనేజర్ లు, రవాణా కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ఇసుక మాఫియా పై సర్పంచ్ ప్రకటన

**టీ మీడియా, జనవరి 24 ,బూర్గంపాడు :** తాళ్లగొమ్మూరు గ్రామ పరిధిలో ఇసుక అక్రమ తవ్వకాలు మరియు రవాణాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కృష్ణవేణి భూర్గంపాడు సబ్ ఇన్స్పెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది,గ్రామ సహజ వనరులైన వాగులు, నదులు , భూములు మన అందరి ఆస్తి అని, కాపాడుకోవలసిన భాధ్యత మన అందరి పైన ఉందని, గ్రామ సంపదను కొందరు వ్యక్తులు తమ స్వార్థం కోసం దోచుకోవడం పర్యావరణానికి మరియు భవిష్యత్ తరాలకు తీరని నష్టం జరుగుతుంది అని,చట్టం అందరికీ సమానమే రాజకీయ పలుకుబడి ఉన్నా, అధికారుల అండ ఉందని భావించినా, చట్ట ఉల్లంఘన జరిగితే ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదు అని, ఇకపై అక్రమ రవాణా చేసే వాహనాల వివరాలు మరియు వ్యక్తుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించి అధికారులకు అప్పగించడం జరుగుతుంది అని,ఇది ఎవరిపై వ్యక్తిగత కక్ష కాదు, గ్రామ అభివృద్ధి పర్యావరణ పరిరక్షణ కోసం తీసుకున్న నిర్ణయం, ఇకపై మాటలు ఉండవు, కేవలం చట్టపరమైన చర్యలు మాత్రమే ఉంటాయి అని గ్రామాభివృద్ధి కోసం, పర్యావరణం కోసం ప్రతి ఒక్కరూ ఈ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాళ్లగొమ్మూరు సర్పంచ్ కృష్ణవేణి, బి ఆర్ యస్ పినపాక నియోజకవర్గం నాయకులు చల్లకోటి పూర్ణచంద్రరావు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత ముగ్గురు అరెస్ట్

**టీ మీడియా ,జనవరి 24 ,భూర్గంపాడు :** భూర్గంపాడు మండలం సారపాక ఏరియా లో పోలీస్ తనిఖీలు చేపట్టగా మూడు కేజీల గంజాయి తో పట్టుబడ్డ ముగ్గురు వ్యక్తులు, వారిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేయడం జరిగింది, వీరు ఖమ్మం కు చెందిన వారు గా గుర్తించారు, ఒక ద్విచక్ర వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నా



ఎస్ ఐ నాగ బిక్షం, సిబ్బంది. ఇంత నిఘా పెట్టి వాహాన తనిఖీలు చేస్తున్న కూడా గంజాయి రవాణా జరుగుతుంది అని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటే తప్ప ఇలాంటివి మళ్ళీ జరగవు అని, గంజాయి వలన యువత తప్పుదారి పడుతున్నారు అని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన సింగరేణి మండల విలేకరులు

**టీ మీడియా,జనవరి24,సింగరేణి(కారేపల్లి):**సింగరేణి మండలం చీమలవారిగూడెం గ్రామానికి చెందిన చీమల రాజశేఖర్, మమత దంపతుల కుమార్తె ఓశిజ్ఞ అన్నప్రాసన వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి మండల ప్రెస్ క్లబ్ విలేకరులు అందరూ హాజరై రాజశేఖర్ మమతల కుమార్తె ఓశిజ్ఞ ను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండలం రిపోర్టర్స్ భాగం నాగేశ్వరరావు, తోకల సతీష్,ఆదేర్ల నాగరాజు, శివ, బోడ అశోక్, గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలం నుండి మేడారంకు ప్రత్యేక బస్సులు

**టీ మీడియా,జనవరి 24, భద్రాచలం :** మేడారం జాతరకు ప్రత్యేక బస్సుల ను ఏర్పాటు చేసిన భద్రాచలం టియస్ ఆర్టిసి ఈ నెల 27 నుండి 30 వ తారీకు వరకు జరుగు మేడారం సమ్మక్క సార్లమ్మ జాతర సందర్భంగా టిఎస్ ఆర్టిసి భద్రాచలం డిపో నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు అని, 25వ తారీకు ఆదివారం నుండి ఇట్టి బస్సులు అందుబాటులో ఉంటాయి అని, భద్రాచలం బస్టాండ్ నుండి ఇట్టి ప్రత్యేక బస్సులు నడపబడును అని, ఈ యొక్క అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోగలరు అని, భద్రాచలం నుండి మేడారం వరకు టికెట్ రేట్లను కూడా విడుదల చేసారు, ఫుల్ టికెట్టు 300 రూపాయలు హాఫ్ టికెట్టు 150 రూపాయలు , పాల్వంచ నుండి ఫుల్ టికెట్టు 310 హాఫ్ టికెట్ 170 రూపాయలు, ఎవరైనా 50 మంది ప్రయాణికులు ఉంటే మీ ఇంటి వద్ద నుండే మేడారంకు బస్సును ఏర్పాటు చేయగలం అని, కావున భద్రాచలం చుట్టుపక్కల ప్రాంతాల వాళ్ళు పరిసర ప్రాంతాల వాళ్ళు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు అని భద్రాచలం డిపో మేనేజర్ తెలియజేశారు..

## బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని

## సర్పంచ్ కి వినతిపత్రం



**టీ మీడియా, జనవరి 24 ,భూర్గంపాడు :** సారపాక పట్టణంలో విచ్చలవిడిగా అధిక రేట్లకు విక్రయిస్తూ గుడి బడి అని తేడా లేకుండా మద్యం బెల్టు షాపులను నడిపిస్తూ దందా నిర్వహిస్తున్న సంబంధిత వారి పై పాలకవర్గంలో తీర్మానం చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవటానికి కృషి చేయాలని సారపాక మేజర్ గ్రామపంచాయితి సర్పంచ్ గుగులోతు కిషోర్ శివరాం నాయక్ కు, ఉప సర్పంచ్ కన్నెదారి రమేష్ లకు వినతిపత్రం అందజేసిన 14వ వార్డు మెంబర్ కొమరం సావిత్రి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ నలుమూలల నుండి పొట్ట చేత పట్టుకొని పనుల కోసం వచ్చిన వారు ఎక్కడపడితే అక్కడ బెల్టు షాపులు ఉండటం వల్ల కుటుంబాలు ఆర్ధికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు ఇంత జరుగుతున్న ఎక్కడ నిద్రపోతున్నారని ప్రశ్నించారు అవినీతి లో కూరకపోయి బెల్ట్ షాపులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు దారితీస్తుందని అన్నారు గిరిజన ప్రాంతం ఏరియాలో పిసా గ్రామసభ అనుమతి లేకుండా మద్యం షాపులు నడపడమే కాకుండా ఎక్కడపడితే అక్కడికి బెల్ట్ షాపులకు ఎలా మద్యం సరఫరా చేస్తారో సంబంధిత వ్యాపారాలు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుగులోతు కిషోర్ శివరాం నాయక్ మాట్లాడుతూ తప్పనిసరిగా పాలకవర్గ సమావేశంలో తీర్మానం చేసి సంబంధిత అధికారులకు సమాచారం అందించి చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి, హెచ్ఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దామర ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

### టీ మీడియా కథనానికి

మొబైల్లో మాట్లాడి కాంట్రాక్ట్ కార్మికులకు అందుబాటులో నిరంతరయంగా ఉండి వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కన్నెదారి రమేష్, పాలకవర్గ సభ్యులు వెంకటేశ్వరరావు, శ్రీదేవి, మూలం నవ్యశ్రీ, నాయకులు కొనకంచి శ్రీను, తాలూరి జగదీశ్వరరావు, పేరాల శ్రీనివాసరావు, దామెర ఆదినారాయణ, గుంటుపల్లి హరీష్, గోపి రెడ్డి ఓబుల్ రెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.